

మాధవీ కంబైన్స్
సుపుత్రుడు
నిర్మాతలు
జె. సుబ్బారావు
జి. రాజేంద్రప్రసాద్
దర్శకత్వం
తాతినేని రామారావు
లక్ష్మీ ఫిలింస్
సంగీతం: కె.వి. మహదేవన్ కెమెరా: సెల్వరాజ్

తారాగణం

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు

జగ్గయ్య

గుమ్మడి

పద్మనాభం

రాజనాల

లక్ష్మి

అంజలీదేవి

సురభి బాలసరస్వతి

లక్ష్మీకాంతమ్మ

పద్మిని

విజయచంద్ర - పెరుమాళ్ళు - మిక్కిలినేని - విజయలక్ష్మి - లలిత - ఇందిర

ఇంకా :- ధూళిపాళ, సాక్షి రంగారావు, సారధి. కాకరాల, రాళ్ళభండి కామేశ్వరరావు, జి.యస్.స్వామి జాగర్లమూడి బుల్లిబాబు. పి. రమణారెడ్డి, పి. వెంకటేశ్వరరావు, సునీల్ చౌదరి, చంద్రబాబు సుబ్రహ్మణ్యచౌదరి, కోళ్ళ సత్యం, వీరమాచనేని బ్రదర్స్.

దర్శకుడు :

తాతినేని రామారావు

నిర్మాతలు :

జాగర్లమూడి సుబ్బారావు

గోరంట్ల రాజేంద్రప్రసాద్

డిస్ట్రిబ్యూటర్స్ -

ఆంధ్ర - లక్ష్మీఫిలింస్

మైసూర్ - సుధాచిత్ర

ఒరిస్సా - శ్రీ మహాలక్ష్మి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

మాధవీ కంబైన్స్ :

"సుపుత్రుడు"

కథాసంగ్రహం

యుగ యుగాలుగా సమాజంలో ఎందరో అమాయక స్త్రీలు కామాంధుల కబంధహస్తాలలో బలియైపోయారు.

సమాజం వేషభాషల్లో ముందడుగు వేస్తోందిగాని నీతి మార్గంలో మాత్రం వెనుకంజ వేస్తోంది... ఎప్పటికప్పుడు మరో విషాదగాథ పుడుతూనేవుంది.

ఆనాడు గౌతముని భార్య 'అహల్య' ఇంద్రునివల్ల మోసం పోయి పతిశాపంతో 'పాషాణి' అయిపోయింది. అయితే అవతారపురుషుడైన శ్రీరాముని పాదస్పర్శతో మరల మనిషయింది.

ఈనాడు మన కథలో లక్ష్మి ఒక పల్లెటూరిపిల్ల, అమాయకురాలు. ఊర్లో మోతుబరి కుర్రవాడు ధర్మరాజును ప్రేమించింది. తన సర్వస్వం అర్పించింది. అతను డబ్బు కోసం మరో పిల్లను అంగీకరించాడు. లక్ష్మి గర్భవతి అని తెలియగానే, వూళ్ళో పంచాయితీలో తప్పుడు సాక్ష్యాలతో ఆమెను 'కులట...పతిత' అని నిందవేసి హింసపెట్టాడు.

తల్లి తండ్రి లేని లక్ష్మిని పెంచిన తాత పరంధామయ్య యీ అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు ధర్మరాజు నాగభూషణమనే మిత్రుడి ప్రోద్బలంతో లక్ష్మి యింటికి నిప్పు పెట్టించాడు. మంటలలోనుండి ఎలాగో తప్పించుకుని లక్ష్మి బయటపడి గమ్యంలేని పయనంతో ఒక వూరిబయట దారిలో పడిపోయింది. ఆదారినేవస్తున్న దయామయుడైన డాక్టరు దయానిధి ఆమెను రక్షించాడు. అతని నర్సింగ్ హోంలోనే ఆమె మగ శిశువును ప్రసవించింది. తన కథ తన బిడ్డకు తెలిస్తే ప్రమాదమని ఆమె ఆ పసికందును దయానిధి బంగళాలో విడిచి వెళ్ళిపోదామని ప్రయత్నిస్తుంది. తనబిడ్డని తెలిస్తే లోకం బతకనివ్వదని భయపడుతుంది. ఇదిదయానిధి గ్రహించి "అమ్మా! నువ్వేం భయపడకు. నీ బిడ్డను నా బిడ్డగా పెంచుతాను. నువిక్కడే వుండు. నువ్వు తల్లివని తెలియనీయను. మమకారాన్ని

నిగ్రహించు. యీ నాటినుండి నువ్వు తల్లివి కావు. పెంచే ఆయావుమాత్రమే'' అని ఓదార్చాడు. దయానిధి ప్రేమ బంధాలతో గోపీ పెరిగి పెద్దవాడయ్యాడు. తన తల్లని తెలియక ఆమెను పనిమనిషిలానీచంగా చూస్తాడు. అవమానిస్తాడు.

గోపీ కాలేజీలో మాధవిని ప్రేమించాడు. కానిధర్మరాజు రెండవ భార్య సంతానం రమేష్ కూడా మాధవిని ప్రేమించాడు. నాగభూషణం ధర్మరాజు వియ్యంకులు కావాలను కుంటూ వుంటారు.

ఒకనాడు గోపీ మాధవిని దయానిధికిపరిచయంచేశాడు. తాము ఒకరినొకరు ప్రేమించుకున్నామని, పెళ్ళాడాలను కొన్నామని ఆశీర్వదించమన్నాడు. దయానిధి సంతోషంగా అంగీకరించాడు.

మాధవి తండ్రి నాగభూషణం యీ విషయం తెలిసి గోపీని మందలిద్దామని వచ్చి, దయానిధి ధనికుడని తెలిసి మనసు మార్చుకుని గోపీకే తనబిడ్డనిచ్చి పెళ్ళి చేయాలని చెప్పాడు.

ఇది చూసిన లక్ష్మి కలవర పడిపోయింది. ఒకనాడు తన బ్రతుకులో విషం కక్కినవాడు ఆ నాగభూషణమని

గోపీకి మాధవితో పెళ్ళి జరగడానికి వీల్లేదంటుంది. అప్పుడే వచ్చిన గోపీ లక్ష్మిమీద మండిపడి, ఎవరు అవునన్నా కాదన్నా తానుమాధవినే వివాహమాడతానని ప్రతిజ్ఞ చేశాడు.

విధి అంతటితో ఆగిందా...?

దయానిధికి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది, గోపీ గోపీ అంటూ కలవరిస్తుంటే, లక్ష్మి గోపీ కోసంగాలిస్తుంది. గోపీ ఆ రోజు స్నేహితులతో పార్టీలో వున్నాడు. ఈవార్త గోపి స్నేహితుడు పాపి ఫోనులో చెప్పాడు.

తన కొడుకు దుర్వ్యసనాలకు లోనైనాడని తల్లి తాచు పాములాగా అతని రాకకు ఎదురు చూస్తుంది. గోపీ రాగానే ఆచెంపా, ఈ చెంపా వాయిస్తుంది. గోపీ ఆమెను కోపంతో బయటికి గెంటేశాడు. యిది గమనించిన దయానిధి గోపీని మందలించి లక్ష్మి గోపీ కన్నతల్లియని రహస్యాన్ని బయట పెట్టాడు. గోపీ నిర్విణ్ణుడైపోయాడు.

"అమ్మా" అని కేక పెట్టి ఆమె పాదాలమీద పడాలని పరుగెత్తపోయాడు "అమ్మకాదు, ఆయా" అని దయానిధి వారించాడు.

4

"కన్న తల్లని తెలిసిం తర్వాతకూడా యింకా ఆయా అనమంటారా! ఏమిటీ ఘోరం! ఏమిటిది!'' అంటాడు కన్నీళ్ళతో .గోపి.

"నీ తల్లి పదిమందిలో పరమ సాధ్వి అని ఋజువు కావాలి. నీ తండ్రి తన తప్పును ఒప్పుకోవాలి. ఆమెమీద కళంకం పోవాలి. అందాకా నువ్వమ్మా అని పిలిచినా, ఈ రహస్యం నీకు తెలసిందని ఆమె గ్రహించినా ఆమె బ్రతుకదు. నువ్వాపని చేసి సుపుత్రుడవనిపించుకో'' అని చెప్పి కన్నుమూశాడు దయానిధి.

తన తల్లి పవిత్రమూర్తియనే పరమ సత్యాన్ని ఋజువు చేయాలని తనతండ్రి ఆమెను భార్యగా స్వీకరించేలాచేయాలని గోపీ ఆమె స్వగ్రామానికి బయల్దేరాడు.

యీ వుద్యమంలో అతనికి అండగా మనసారా ప్రేమించిన మాధవి కూడా పాల్గొంటుంది. లోకంలో ఏ కన్నెపిల్లా ఎన్నడూ ఎరుగని ఒకభయంకరమైన అపనిందఆమె నెత్తి నేసుకుంది

ఏమిటా భయంకరమైన అపనింద?

ధర్మరాజు, నాగభూషణం లాంటి దుర్మార్గులకు బుద్ధొచ్చిందా ?

నిజం రుజువైనతర్వాత కళ్ళులేని కుళ్ళుసమాజానికి పిచ్చి కుదిరిందా ?

రాళ్ళతో కొట్టిన వూళ్ళో లక్ష్మిని పూలతోపూజించారా?

గోపీ ''సుపుత్రుడ''ని పించుకున్నాడా ?

చిత్రంచూసి చెప్పండి!

★

- ౨

పా ట లు

పాట 1 రచన : కొసరాజు

పాడినది : ఘంటసాల-సుశీల & బృందం

కోరస్ : లేవిడి, లేవిడి, లేవిడి, లేవిడి, లేవిడి...
గోపి : అయ్యిందయ్యో, అయ్యిందయ్యో
అమ్మాయిగారి పని అయ్యిందయ్యో...
బుగ్గమీద ఎరుపుకాస్త తగ్గిపోయింది
ముద్దులుగారే ముఖము వాలిపోయింది
సారధి : పాపం...
వోడినవాళ్ళకువేద్దాంవాడిపోయినదండలు
పక్కన అరిచినవాళ్ళకు నెత్తిన సున్నపు
కుండలు...
కొరస్ : గోవిందా... గోవిందా....
మాధవి : ఓడిన వాళ్ళకు వొచ్చే లోట్లేముంది -
చీకటి వెంబడి వెన్నెల కాచుకు వుంది
కోరస్ : ఆ హ్హా హ్హా...
మాధవి : అల్లరి చెయ్యంగానే ఏమయ్యింది?
ఒళ్ళు విరుచుకోంగానే ఏమవుతుంది?

గోపి : అయ్యో, అయ్యో, అయ్యో, అయ్యో -
అయ్యిందయ్యో-అయ్యిందయ్యో -
అమ్మాయిగారి పని అయ్యిందయ్యో -
గోపి : ఎందుకొచ్చిన ఎన్నికా
ఓ అందాల బాలికా
గెలవడమంటే తేలికా
యింటికి పదండి చాలిక ...
కోరస్ : షేమ్, షేమ్. షేమ్....ఛం....ఛం...
మాధవి : ఇల్లలకంగానే పండుగ యౌనా?
గెలవంగానే సంబడమౌనా?
దెబ్బకు దెబ్బ తీయకుందుమా?
అబ్బాయిగారి అంతు తేల్చమా?
గోపి : అయ్యో, అయ్యో, అయ్యో, అయ్యో
అయ్యిందయ్యో అయ్యిందయ్యో -
అమ్మాయిగారి పని అయ్యిందయ్యో
గోపి : కో కో కొలాలు బలే
కోరస్ : యిచ్చారయ్యో -
గోపి : పచ్చనోట్లు కూడ దెచ్చి
కోరస్ : పంచారయ్యో -

గోపి : గావుకేకలేసుకుంటూ
కోరస్ : తిరిగారయ్యో -
గోపి : గాడిదతన్నులు బాగా
కోరస్ : తిన్నారయ్యో -
గోపి : బాకాలు ఊదారు - కాకాలు పట్టారు -
కోరస్ : కా కా కా కా
గోపి : లుకలుకలై బెకబెకలై హొయ్యారయ్యో-
అయ్యిందయ్యో - అయ్యిందయ్యో -
అమ్మాయిగారి పని అయ్యిందయ్యో -
కోరస్ : అయ్యిందయ్యో - అయ్యిందయ్యో -
అమ్మాయిగారిపని అయ్యిందయో -
అమ్మాయిగారి పని అయ్యిందయ్యో -

పాట 2 రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : ఘంటసాల, లక్ష్మి

గోపి : ఒహెూ హెూ వయ్యారి వగలమారి కుమారి
వై ఆర్ యు సారీ-వై కాంట్ యూ మ్యారీ
మాధవి : యూ...
గోపి : నోనోనో...నోనోనో...
నడవకు నడవకు అంతజోరుగా-
మాధవి : నడుస్తాను నీకేం?
గోపి : నాకేం? అహ..
నీ అందాలూ చందాలూ అలసిపోయేనూ
నడుము నలిగి పోయేనూ
నడవకు నడవకు అంత జోరుగా
నీ అందచందాలు అలసిపోయేనూ
చూడకు చూడకు అంత కోరగా
మాధవి : ఊఁ-
గోపి : చూడకు చూడకు అంత కోరగా
నీ చూపులో ఎరుపు నాకు
కైపులాగ తోస్తుంది-నన్నేదో చేస్తుందీ
మాధవి : ఆహాఁ-
గోపి : ఒహ్హొ హ్హొ వయ్యారి...
మాధవి : యూ సిల్లీ...
గోపి : పడుచుదనం మిడిసిపాటు ఎంతకాలము
గడుసువాడు తగిలితే కాళ్లబేరము

యీ రుసరుసలూ బుసబుసలూ
ఎందుకమ్మాయీ
ఇంకాపసవుంటే వేసుకుందాం
రోజూ లడాయి
ప్రతిరోజూ లడాయీ-
వై అర్ యూ సారీ-వై కాంట్ యూమ్యారీ

మాధవి : అబ్బబ్బబ్బ-

గోపి : బిగదీయకు బిగదీయకు పైటకొంగును
పాత బిగదీస్తే బిగువంత బైటపడేనూ
కౌగిట దాచమనేనూ-
ఎగదోయకు ఎగదోయకు కోడెగుండెను-
నువ్వెగతాళికి చేస్తే అది వెంటపడేనూ -
నీ అంతేదో చూసేను -

మాధవి : ఏయ్ -

గోపి : ఓ హెలూ హెలా వయ్యారివగలమారికుమారి -

పాట 3

రచన : ఆత్రేయ
పాడినది : ఘంటసాల, సుశీల

మాధవి : చిలకమ్మా పిలిచింది

8—

గోపి : గోరొంకా పలికింది

మాధవి : చిలకమ్మా పిలిచింది-చిగురాకు గొంతుతో

గోపి : గోరొంక వాలింది-కొండంత ఆశతో-

మాధవి : చిలకమ్మా పిలిచిందీ-

గోపి : గోరొంకా పలికిందీ-

మాధవి : ఉరిమేటి మబ్బులే-చిఱుజల్లు కురిసేది
చెఱలాడు మనసులే-చెలిమితో కలిసేది

గోపి : చినదాని బుగ్గకు సిగ్గెపుడు వచ్చేది
అనుకోని వలపులూ-అప్పుడే తెలిసేది.

మాధవి : చిలకమ్మా పిలిచింది

గోపి : గోరొంకా పలికింది

గోపి : ఎట్టి ఎట్టిగా పూచింది దానిమ్మ పువ్వు
కుఱ్ఱతనమంతా ఒలికావు-కులుకుల్లోనువ్వు

మాధవి : ఇష్—
చలిగాలి వీచింది-ప్రాణాలు జివ్వని
అదిగిలిగింత పెట్టితే-అనుకొంటినువ్వని॥చిల

గోపి : ఆ కొండ యీ కోన-కలిశాయి మంచులో
నిరెండ తోచింది-నీవున్న తావులో
ఆ కొండ యీకోన-కలిశాయి మంచులో

మాధవి : నీరెండ తోచింది-నీవున్న తావులో
ఊగింది మనపడవ వయ్యారి కొలనులో
గోపి : సాగాలి మనబ్రతుకు యీ తీపి వూపులో
మాధవి : చిలకమ్మా - పలికింది
గోపి : గోరొంకా - పలికింది
మాధవి : చిలకమ్మా పిలిచింది చిగురాకుగొంతుతో
గోపి : గోరొంకా వాలింది కొండంత ఆశతో
మాధవి : చిలకమ్మా - పిలిచింది
గోపి : గోరొంకా - పలికింది -

పాట 4

రచన : కొసరాజు

పాడినది : ఘంటసాల

పాపి : భలే మంచి చౌక బేరమూ-
రండి రండి కొనండీ -
మాయా బజారున్నది
మంచి బజారున్నదీ -
మాయేదో - మంచేదో
నిజము మీరె తెలుసుకోండి ॥భలే॥

పాపి ౧ : మాటలమ్ము బూటకాల
బ్లాకు మార్కెటండి అది
అచ్చమైన కల్పతరువు
కామధేనువండి యిది
వచ్చినవాళ్ళందరికి
నిలువు దోపిడి అక్కడ
కారుచౌకగా దొరికే
అంగడి వున్నది యిక్కడ- ॥భలే॥

౨ : చేనుపైన అప్పులిచ్చి
పైరును భోంచెయ్యము
అప్పుపెట్టి వడ్డీలకు
ఆస్తి సఫా చెయ్యము
రంగునీళ్ళు బోసి మందు
లంటూ మసిబుయ్యము
బియ్యంలో రాళ్ళు గలిపి
ముప్పైనా వెయ్యము ॥భలే॥

౩ : వేషాలు మోసాలూ
కోకొల్లలు అక్కడ
న్యాయం ధర్మం నడిచే
పద్ధతులున్నవి యిక్కడ

-౪

గుత్త పెట్టుబడిదారుల
గురుడున్నాడక్కడ
నలుగురినీ కూడగట్టు
నాయకుడున్నాడిక్కడ ॥భలే॥

పాట 5

రచన : సి. నారాయణరెడ్డి
పాడినది : ఘంటసాల, సుశీల

గోపి : ఏమివ్వనూ-నీకేమివ్వనూ -
నా మనసే నీదైతే ఏమివ్వనూ?
నన్నే వలచీ నా మేలు తలచి
లేని కళంకం మోసిన ఓచెలీ -
మచ్చలేని జాబిలీ - ॥ఏమి॥

గోపి : తారకలే కోరికలై మెరియగా-
కనులు విరియగా -
వెన్నెలలే వేణువులై పలుకగా
మధువులొలుకగా
యుగయుగాలు నిన్నే వరియించనా
నా సగము మేన నిన్నే ధరియించనా?

మాధవి : ఏమడుగనూ? ఇంకేమడుగనూ?
నీ మనసే నాదైతే-యేమడుగనూ?

మాధవి : నీ కన్నుల వెలుగులే తారకలై
నయన తారకలై
నీ నవ్వుల జిలుగులే చంద్రికలై
కార్తీక చంద్రికలై
జగమంతా నీవె అగుపించగా
నీ సగము మేన నేనే నివసించగా -

మాధవి : ఏమడుగనూ? ఇంకేమడుగనూ
నీ మనసే నాదైతే ఏమడుగనూ?
నిన్నే వలచీ నీ మేలు తలచీ
బ్రతుకే నీవై పరవశించు చెలినీ -
నీ జాబిలినీ - ॥ఏమడుగనూ?॥

ఇరువురు: ఆహా—ఆహాహా—ఆహాహా-
ఊహూహూ - - ఊహూహూ - -
హూ - హూ - హూ -

★

శ్రీ పద్మనాభ విజయవాడ-3.


సాంకేతిక నిపుణులు

కథ - గుహనాథన్
స్క్రీన్‌ప్లే - ముళ్ళపూడి వెంకటరమణ
మాటలు - బొల్లిముంత శివరామకృష్ణ.
చెరువు ఆంజనేయశాస్త్రి
పాటలు - ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, కొసరాజు
సంగీతం - కె. వి. మహదేవన్
నేపథ్యగాయకులు - ఘంటసాల, సుశీల
రికార్డింగ్ - పి. కృష్ణంరాజ్ (సారధీస్టూడియోస్)
సాంగ్స్ రీ రికార్డింగ్ - ఎ. ఆర్. స్వామినాథన్
(విజయాఎంటర్‌ప్రైజెస్)
కూర్పు - కె. ఎ. మార్తాండ్
కళ - జి. వి. సుబ్బారావు
కాస్ట్యూమ్స్ - బి. నారాయణమూర్తి
మేకప్ - చౌదరి, కోటేశ్వర్రావ్, పోతరాజు,
సుబ్రమణ్యం
స్టిల్స్ - సత్యం (జైహింద్ స్టూడియోస్)
పబ్లిసిటీ - ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటీ - లక్ష్మి ఎడ్వర్టయిజర్స్
స్టంట్స్ - జి. వి. రాఘవులు అండ్ స్వామినాథన్ పార్టీ

అవుట్‌డోర్ యూనిట్ - ప్రసాద్ ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
నిర్మాణ నిర్వహణ - బి. చెంచురామయ్య
ప్రొడక్షన్ మేనేజర్స్ - యన్. వి. కృష్ణ, బి.జి.నాయుడు
డి. భాస్కర్రావ్, పి. వి రాజగోపాల్
అసోసియేట్ డైరెక్టర్ - చెరువు ఆంజనేయశాస్త్రి

సహాయకులు :-

అసిస్టెంట్ డైరెక్టర్స్ - కె. ధర్మరాజ్, కె. కృష్ణమూర్తి
మ్యూజిక్ - పుహళేంది
ఎడిటింగ్ - కె. నాగేశ్వర్రావ్
మేకప్ - సుబ్బారావ్, రాము, అబ్బాజి
కాస్ట్యూమ్స్ - చక్రం – శాయి
స్టిల్స్ - వీరచరణ్, సుందరం
స్టూడియో : శ్రీ సారథి (హైద్రాబాద్)
ప్రాసెసింగ్ - సారధీ స్టూడియో లేబొరేటరీ
(హైద్రాబాద్)



మాధవీ కంబైన్స్
సుపుత్రుడు
నిర్మాతలు
జె. సుబ్బారావు జి. రాజేంద్రప్రసాద్
దర్శకత్వం
తాతినేని రామారావు
సంగీతం: కె. వి. మహాదేవన్
కెమెరా: సెల్వరాజ్
లక్ష్మీ ఫిలింస్
12